వ. ఇట్లు జరుగుచుండ నొక్కనాఁ డవ్వాదినెలు దమ నుఱఁదిప్రియ వాదితనంబు చూచి కనుకట్టుఁదనంబున సతనిధర్మంబునకు విఘ్నంబు గావింపఁదలంచి తమపురుషులం జేరి సఖేదంబుగా నిట్లనిరి.

ఉ. అత్తకు మేముమూర్ఖులుక మాయమచిత్తములోని వారమై
వత్తుము పెద్దవారుగలవారికి నన్నియుఁ జెల్లుఁ గాక నేఁ
డిత్తఱి మమ్ముఁ బుచ్చి పని యెవ్వరు గొందురు మిమ్ముఁ జూచి నే
రెత్తగ నోడి యొకలుకు తెన్నఁడుఁ జెప్ప మెఱింగి యుండియున్.

వ. అని పలికి తమతోడికోడలిం బ్రసంగించి.

క. పనిపంప వెఱతు మాబిడ
పని యెప్పుడు చేసిచేసి పాయపడితిమె
వ్వని రాజ్యమని యెఱుంగదు
తనచేఁతకుఁ దోఁడు మమ్ముఁ దప్పులుపట్టున్.

క. తా మాకు సత్తయైనది
యామఱఁదియు మాకు మామయై వర్తించున్
నే మయ్యిరువుర చేతను
శ్రాములఁ బడలేము నారిపాములభంగిన్.

ఉ. పాలుల పేరు చెప్పకొని పానఁడుపప్పును పాయసంబునై
దాలు పసంట్లవంటకము సాజ్యముఁ గమ్మని కూరగాయలున్
జూలు దించు వారసతి చొప్పన గోళ్లను మీటుకొంచు మా
తో రొదగొట్టు నీదగరతోఁ బడఁజాలము వేయిచెప్పినన్.

క. తనగడన లేదు మీ తె
చ్చిన యవి తోడ్తోన వ్యయము చేసెడి నింకీ
తనితోడి పొత్తు పదివే
లును వచ్చె మనకు విభక్తులును గావలయున్.

క. తనయాలును దానును గుడు
వను గట్టను నిట్టి యాయవస్థలఁ బడ నే

నేమికార్యముఁ గోరి యేఁగుదెంచుచున్నాఁడ?
చెప్పుడు నీచారిత్రమేమువిందు;
మెఱుఁగుదో నీవు మమ్ముఁ గలతెన్నుగా?
నెఱుఁగకుండిన నేమి? యెఱిఁగికొనుము;

తే. గీ. దండపాణి యుతుం డనఘుం డతండు
నరుణుఁడు. తఁడేను నిర్జరవల్లభుండఁ;
బిఱిదిశార్థంబు వినుము; మేల పెక్కుమాట
లర్థులై వచ్చితిమి మము నాదరింపు. 3

వ. ముహూర్తమాత్రంబున మార్గఖేదం బపనయించి కార్యని
వేదనం బొనర్చెద మనిపలికి యభిధానకుశలుండైన యవ్విబుధనాయకుం
డూరకుండిన. 4

తే. అర్థి యనుపేరు చెవిసోఁకినంతమాత్ర
జామకోఁ బులకించె నజ్జనవిభుండు
ప్రావృషేణ్య పయోధర ప్రభవమైన
గాలి తనిచిన నీపవృక్షంబు వోలె. 5

వ. ఇట్లు సంతసిల్లి భూవల్లభుం డంతర్గతంబున. 6

క. త్రిదశులకును దుర్లభమౌ
మగధేశంబైన యట్టి మంచిపదార్థం
బది యెట్టిదొ కో వేగమ
యొదవుఁ గొకో యడిగినపుడ యుచితంబునకున్. 7

తే. అడిగినప్పుడె యిత్తునే ప్రాణమైన
నర్థిమాత్రంబునకు వేడ్క యతిశయిల్ల
నట్టి యేనిందుకింత యాందోళపడిన
నకట యేమిచ్చి పరితోషమందుదాఁడ. 8

క. ప్రాణంబుకంటె భీమ
సేనపతనూజమోదఁ గూర్మిఁ గలదు కో

ర్వాణాధీశ్వరుఁడయ్యెలి
వేఁడ మదిఁ గోరెనేని వేగమ యొసఁగున్. 9

గీ. ఎద్దియొకో పేరియభిలాష మెఱుఁగుభంగి
యడుగకయె మున్న యీవి భాగ్యంబుగాదె
వాంఛ నెఱిఁగియు సర్థార్థి వచనదైన్య
మాత్మసహియింపఁ జాలువాఁడధమదాత. 10

మ. కటికితనంబు మాన్చి చటుకాకువిడంబముఁ గూర్చి లజ్జసం
కటపడఁజేసి యర్థిఁ గడుఁగాఱియపెట్టిన పాతకంబు న
క్కట తలఁగంగఁజాలునొకో కాలవిలంబము నాచరించి పి
మ్మటఁదదభీప్సితార్థము సమర్పణ సేయుప్రదాత యెమ్మెయిన్. 11

చ. కమలము పంకసంకరవిగర్హిత మర్హముగాదు నిల్వఁగాఁ
గమలకు నంచు నెంతయును కౌతుక మింపెసలార నర్థిదోః
కమలము నిర్మలంబు నతిగాఢవివేకులు తద్విహారస
ద్మముగ నొనర్తు రప్రతిమదానకళాకలనాధురీణతన్. 12

ఉ. దాన కళా కలాప సముదంచిత సారవివేకసంపదన్
మానితయాచమాన జనమానసవృత్త్యభిపూర్తిబుద్ధి యె
వ్వానికి లేదొకింతయును వాఁడొకరుండు భరంబు ధాత్రికిం
గానలు గావు శైలములు గావు పయోధులు గావు భారముల్. 13

గీ. తలఁపసధర్మ్ముఁడొకఁడు ప్రదానపాత్ర
మిచట నొక్కటి గొని మీఁదనిచ్చుఁగోటి
సుకృతసంపదఁ బారలౌకికమునీద
మానవమువారి కిదియ బేహార మరయ. 14

వ. అని ముహూర్తమాత్రంబు చింతించి యానిషధరాజు ప్రసన్న
ముఖుండై యాబర్హిర్ముఖుల కిట్లనియె. 15

గీ. ఏను చేసినపుణ్యంబు లెట్టివొక్కొ-
ఫలితమయ్యెను మత్పూర్వపరమతపము

జేయుదుఁ గాన హాస్యకారణంబగు నిక్కార్యంబునకు నన్ను భారకుం
జేయకుండ నిపలికినఁ బౌలోమీవల్లభుఁ డిట్లనియె. 21

సీ. ఈమాటలాడకు మిందువంశవతంస
యాడి తప్పఁగ వచ్చు నయ్య నీకు
క్షణభంగురం బైన సంసారమునకుఁగా
ధర్మంబుఁ గీర్తియుఁ దగునె విడువ
నన్వయంబున గాదియగు చందురుఁడు వోలె
సకల కళంకి వేలయ్యెదీవు?
చిరకాలమున నుపార్జింపఁబడ్డ ప్రసిద్ధి
నేఁగఁబొందగ నుపేక్షింప వలదు

తే. గీ. పరుసనైన చింతామణిఁ బసరమైన
కామధేనువు మ్రానైన కల్పకంబు
నడిగి వైఫల్యమును బొంద రర్థిజనులు
మిన్నకయ పోదుమే యేము నిన్ను నడిగి? 22

చ. అసదృశదానవైభవమహాగుణధన్యుని నిన్ను దేవతా
నికరము యాచకత్వమున వేడఁగవచ్చుట కారణంబుగాఁ
బ్రసవవికాసమాత్రమునఁ బాండురభాసము నొందుఁ గాక యా
నగము యశోవిహీనమగు కల్పమహీరుహపంచకంబుచేఁ. 23

ఉ. అక్షరముల్ పఠించుసమయంబునఁ బాఠము సేయఁడయ్యెనో?
శిక్షితవర్ణమధ్యమునఁ జెందెనొ విస్మృతి? యంచు, నర్థులు
ప్రేక్ష యొనర్తురీక్రియ నభీష్టఫలప్రతిపాదనక్రియా
దక్షుని నిన్నుఁ గూర్చిన యధర్మనికారమున న్నకారముల్. 24

శా. ఈయర్థంబు ఘటింపవన్న నృప నీ కెంతేని మేలయ్యెడున్
మాయాశీర్వచనంబులం ద్రిజగతీమధ్యంబున న్నీయశ
శ్ఛాయామండల మిందుకుందకుముదస్వచ్ఛంబు సంధించు సం
ధాయుక్తిన్ శితిపీతరోహితహరిద్వర్ణోపసంహారమున్. 25

